# కోరుకొండ గ్రామంలో భారీగా పెరిగిన వీధి కుక్కల బెడద..



**కుక్కల నుండి ప్రజలకు రక్షణ కరువు..**

**కోరుకొండ, పెన్ పవర్, జనవరి 27:** కోరుకొండ గ్రామంలో భారీ సంఖ్యలో పెరిగిన వీధి కుక్కలు ప్రజలకు రక్షణ కరువు వీధిలోంచి బయటికి అడుగు పెడదామంటే కుక్కలకు భయపడుతున్న ప్రజలు ప్రయాణం చేయవలసి వస్తుంది. గ్రామ పంచాయతీ అధికారులు చొరవ తీసుకుని కుక్కల నుండి ప్రజలను రక్షించాలని పలువురు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

## యదేచ్ఛగా అక్రమ కలప దందా..

# చోద్యం చూస్తున్న అధికారులు..



**సీతానగరం, పెన్ పవర్, జనవరి 27:**యధేచ్ఛగా అక్రమ కలప దందా అల్లూరి సీతారామరాజు జిల్లా దేవిపట్నం మండలం నుండి సీతానగరం మండలం వైపుకు పురుషోత్తపట్నం మీదుగా పొలాలలో గుట్టలలో వనములలో గ్రామాలలో ఏపుగా పెరిగిన చెట్లను నేల కూలుస్తున్నారు, యధేచ్ఛగా అక్రమ కలప దందా అక్రమార్కులు చేసుకుంటూ వ్యాపారమే ధ్యేయంగా పెట్టుకొని పచ్చని చెట్లు నరికి దందా సాగిస్తున్నారు, ఈతంగంపై అటవీ శాఖ అధికారులకు తెలిసిన ను చూసి చూడనట్లు వ్యవహరిస్తూ చోద్యం చూస్తున్నారని మండల ప్రజలు వాపోతున్నారు, రైతులకు బురిడీ మాటలు చెప్పి అతి తక్కువ ధరలకే వృక్షాలను కొనుగోలు చేసి వాటిని నేలకూల్చి వారికి అనువైన సమయాన్ని చూసుకొని వాహనాల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తూ క్వింటాళ్లు చొప్పున అమ్ముకుంటున్నారు, ఈ చెట్లు నరికివేత పై అధికారుల నియంత్రణ లేకపోవడంతో విచ్చలవిడిగా అక్రమార్కులు రెచ్చిపోయి చెట్లను నేల కూల్చి అధిక ధరలకు విక్రయిస్తూ అందిన కాటికి దండుకుంటున్నారు, దీంతో ప్రకృతి నాశనమైపోయి సకాలంలో వర్షాలు పడక అతివృష్టి అనావృష్టి కి దాపురిస్తుందని మేధావులు చర్చించుకుంటున్నారు, అధికారుల అలసత్వంతో దళారులకు వరంగా మారిందని కలప దొరికిన కాటికి పొగాకు బేరన్ లకు అమ్ముకుంటూ అక్రమార్కులు యదేచ్ఛగా వ్యాపారాలు కొనసాగిస్తున్నారనే సమాచారం. అక్రమార్కులు వాల్టా చట్టానికి తూట్లు పొడిచి పర్యాటకులను అలరించే సైబీరియన్ పక్షులు సంచరించే ప్రదేశాలలో సైతం చెట్లను నరికి సొమ్ము చేసుకుంటున్నా అధికారులు పట్టించుకోలేదని విశ్వసనీయ సమాచారం, అక్రమ కలప రవాణా అటవీ శాఖ అధికారుల కను సన్నలలో జరుగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి, అధికారులు కలప వ్యాపారస్తులతో చేతులు కలపడంతో వారి సంపాదన మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుందని ప్రచారం వినబడుతుంది, ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులకు అనుమానం రాకుండా అప్పుడప్పుడు తుతూ మంత్రముగా దాడులు నిర్వహించి కేసులు కట్టి అపరాధ రుసుము కట్టించుకొని మమ అనిపిస్తున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి, ఇది ఇలాగే కొనసాగితే వృక్షజాతి అంతమై పర్యావరణంలో మార్పులు వచ్చి ప్రకృతి విలయం సంభవిస్తుందని మేధావులు చర్చించుకుంటున్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రకృతిని కాపాడే ప్రయత్నాలు చేస్తారో లేదో మరి వేచి చూడాల్సిందే.

# దివ్యాంగులను పట్టించుకోని,సంబంధిత అధికారులు



**వి.ఆర్.పురం పెన్.పవర్.జనవరి.27:**మండలంలోని రేఖపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుల పిల్లల సమస్యపై గత మూడు రోజులుగా పత్రికల్లో వరుసగా కథనాలు వస్తున్న,ఇప్పటివరకు స్థానిక అధికారులు ఎవరూ స్పందించకపోవడం శోచనీయమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత ప్రభుత్వ హయాంలోస్పందన కార్యక్రమంలో ఫిర్యాదు నమోదైతే రెండు రోజుల్లోనే జాయింట్ కలెక్టర్,స్థాయి నుంచి ఒత్తిడి వచ్చేది.ఉన్నతాధికారుల జోక్యంతో స్థానిక అధికారులు సమస్య పరిష్కారానికి తీవ్రంగా కృషి చేసేవారని పలువు రు గుర్తుచేస్తున్నారు.ఈ వ్యవస్థ ఎలా పనిచేసేదో గ్రామ సెక్రటరీ,డిజిటల్ అసిస్టెంట్,వెల్ఫేర్,అసిస్టెంట్‌లకు బాగా తెలుసుఅని గ్రామస్థులు చెబుతున్నారు.అప్పట్లో రెవెన్యూ శాఖపై కూడా తీవ్ర ఒత్తిడి ఉండేదని,అంటున్నారు.ఇప్పు డు ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయిందని విమర్శలు వినిపిస్తున్నాయి.గతంలో ప్రజలతో మమేకమై పనిచేసిన వాలంటీర్లు ఇలాంటి సమస్యలను అధికారుల దృష్టికు తీసుకెళ్లి త్వరగా పరిష్కారం వచ్చేలా చేసేవారు.ప్రస్తుతం మూడు రోజులుగా దివ్యాంగుల సమస్యపై పత్రికల్లో వార్త లు వస్తున్న,కాని కనీసం సంబందిత అధికారులు వారి గృ హాలకువెళ్లి పరిస్థితి తెలుసుకునే ప్రయత్నం కూడా చేయ కపోవడం చాలా బాధాకరమైన విషయంఅంటూ పలువు రు ఆరోపిస్తున్నారు.ఇటీవలజరిగిన ప్రజాధర్బార్,లో ఎమ్మెల్యే వచ్చి ఫోటోలు దిగి పిల్లలకు సహాయం చేస్తానని హామీ ఇవ్వడం అభినందనీయమేనని స్థానికులు అంటు న్నారు.అయితే ఈ సమస్య ఎమ్మెల్యే దగ్గరుండి చేయా ల్సింది.కాదని, స్థానిక అధికారులే ముందుండి బాధ్యత తీసుకోవాల్సిన అంశమని అభిప్రాయం వ్యక్తమవుతోంది. కనీసం బాధిత కుటుంబాలను కలిసి ఓదార్పు చెప్పి, సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యతను అధికారులు విస్మరించారని ఆరోపిస్తున్నారు. మంచి ప్రభుత్వం అంటే ప్రచారాలతో కాదని,ప్రజలకు న్యాయం చేసినప్పుడే,ప్రభుత్వంపై నమ్మకం,ఏర్పడు తుందని,గ్రామస్తులు స్పష్టం చేశారు.అధికారపార్టీ నాయకులకు కావలసిన వారికి పెన్షన్లు,రేషన్ కార్డులు సులభంగా మంజూరు అవుతున్నాయని,కానీ నిజంగా అవసరంలో ఉన్న దివ్యాంగ కుటుంబాలు సంవత్సరా లుగా ఎదురుచూస్తున్నాయని,ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య అధికారులకు చిన్నదై ఉండొచ్చు,కానీ బాధితుల కు ఇది జీవితకాల భారం అని వారు చెబుతున్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు అందించే పెన్షన్ రూ.6000 నుంచి రూ.15000 వరకు పెంచింది.అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ పెన్షన్ అందించాల్సి ఉన్నా, అల్లూరి సీతారామరాజు జిల్లా జనవరి2026 నాటికి 99.01శాతం నగదు బదిలీ స్థాయిలో రాష్ట్రంలో ముందున్నా,ఇంకా అనేక అర్హుల పెన్షన్లు పెండింగ్‌లోనే ఉన్నాయి.కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల ప్రాయోజిత పెన్షన్లను సత్వరం మంజూరు చేయాలని ముఖ్యమంత్రి, ఎస్.ఈ. ఆర్.పి.శాఖకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ,అధి కారుల మధ్య సమన్వయలోపం, ఉన్నతాధికారుల నిర్లక్ష్యం వల్ల నూతన పెన్షన్ల మంజూరు ఆలస్యం అవు తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ఇటీవల జరిగిన సమీక్ష సమావేశంలో స్పష్టమైన ఆదేశాలు జారీ అయిన ప్పటికీ,క్షేత్రస్థాయిలో అమలు జరగడం లేదని ఆరోపణలు ఉన్నాయి.దివ్యాంగులకు స్పందన ఆధార్,సదరం సర్టిఫి కెట్ ఆధారంగా,అలాగే ఆధార్ కార్డు ఆధారంగా ష్ట్రజూం://జూస్త్రతీం.ఖజూ.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయవచ్చని సూచనలు ఉన్నాయి.గ్రామ సచివాలయం లో ఈ సేవ ఉచితంగా అందిస్తారని చెబుతున్నారు.కానీ ప్రశ్న ఏమిటంటే,నిజంగా సచివాలయ సిబ్బంది.ఈ ది వ్యాంగుల కోసం ముందుకు వచ్చి ఫిర్యాదు నమోదు చేస్తారా? లేక ఇదీ కేవలం సలహాగా మిగిలిపోతుందా?స్థానిక అధికారులు పెద్ద మనసుతో ఈ చిన్న పిల్లల సమ స్యను ప్రత్యేకంగా ఉన్నతాధికారుల దృష్టికి తీసువెళ్లి,తగి న సహాయం అందించాలంటూ రేఖపల్లి ప్రజలు కోరు తున్నారు.

# శబరి నదిలో గల్లంతైన వెంకటరమణ మృతదేహం లభ్యం





**చింతూరు పెన్ పవర్ జనవరి 27:** మండల పరిధిలోని శబరి నదిలో స్నానానికి దిగిన యువకుడు చల్ల వెంకటరమణ (19) మృతదేహం సోమవారం ఉదయం లభ్యమైంది. చింతూరు బీసీ కాలనీకి చెందిన వెంకటరమణ, తండ్రి చల్ల కృష్ణ (తాపీ మేస్త్రి), గత శనివారం సాయంత్రం 5:30 గంటల సమయంలో ఎయిర్టెల్ టవర్ సమీపంలో నదిలో స్నానం చేస్తూ ప్రమాదవశాత్తు గల్లంతయ్యాడు.
సమాచారం అందుకున్న వెంటనే స్థానికులు, పోలీసు సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. రెండు రోజులుగా నది పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా వెతికిన అనంతరం, సోమవారం ఉదయం కొంత దూరంలో వెంకటరమణ మృతదేహం నీటిలో తేలుతూ కనిపించింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఘటనా స్థలానికి చేరుకుని తీవ్ర విషాదంలో మునిగిపోయారు.
పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రాథమికంగా నీట మునిగి మృతి చెందినట్లు అనుమానిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.
యువకుడి ఆకస్మిక మృతితో చింతూరు బీసీ కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. వెంకటరమణ కుటుంబానికి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు సానుభూతి తెలిపారు.

# ఉపాధి హామీ పేరు మారుస్తూ పేదల పొట్ట కొడుతున్న ప్రభుత్వాలు



**కూనవరం,పెన్ పవర్,జనవరి 27.**మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని,కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టం రాంజీ ఉపాధి హామీ పథకం రద్దు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు అన్నారు.మండలంలోని అభిచర్ల గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలతో జిల్లా కమిటీ సభ్యులు పాయం సీతారామయ్యతో కలిసి పర్యటనలో మాట్లాడుతూ రెండు పూటల ఫేస్ హాజరు విధానాన్ని రద్దు చేయాలని,సాగు చేస్తున్న ప్రతి గిరిజన పేద రైతు భూమిని ఉపాధి హామీ పథకం కింద సాగులోకి తీసుకొని రావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కూటమి ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తున్న

# వ్యక్తిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి...



**కూనవరం,పెన్ పవర్,జనవరి 27.**ప్రజ తీర్పుతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వాన్ని ఉద్దేశపూర్వకంగా కించపరుస్తూ, నిరాధార ఆరోపణలు చేస్తూ, రాజకీయ విషప్రచారానికి పాల్పడుతున్న కొక్కెరపాటి రవీంద్రపై కఠిన చర్యలు తీసుకోవాలని కూనవరం పోలీస్ స్టేషన్‌లో టీడీపీ బూత్ ఇంచార్జులు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవాలనే దురుద్దేశంతో కొంతమంది వ్యక్తులు కావాలనే కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.ప్రజా సంక్షేమం,అభివృద్ధి,శాంతి భద్రతల కోసం నిరంతరం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేయడం ప్రజల తీర్పును అవమానించడమేనని వారు స్పష్టం చేశారు.ప్రభుత్వంపై చేస్తున్న వ్యాఖ్యలు వాట్సాప్ గ్రూప్,పేస్ బుక్ లలో రాజకీయ విమర్శల పరిమితులను దాటి,ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉండటంతో పాటు,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే స్థాయికి చేరుకున్నాయని టీడీపీ నాయకులు ఆరోపించారు. ఇటువంటి బాధ్యతారహిత వ్యాఖ్యలను వెంటనే ఆపకపోతే ప్రజలు తగిన రీతిలో ప్రతి ఘటిస్తారని హెచ్చరించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే అవసరం రాకుండా చట్ట పరమైన చర్యలు తీసుకుని,భవిష్యత్తులో ఇలాంటి రాజకీయ విషప్రచారాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టీడీపీ బూత్ ఇంచార్జులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# పోస్ట్ ఆఫీసుకు బాదంపూడి విద్యార్థుల క్షేత్ర పర్యటన



**పెన్ పవర్, ఉంగుటూరు, జనవరి 27:** ఉంగుటూరు మండలం బాదంపూడి మోడల్ స్కూల్ విద్యార్థులు గురువారం స్థానిక పోస్ట్ ఆఫీసుకు క్షేత్ర పర్యటన నిర్వహించారు. నాల్గవ తరగతి పరిసరాల విజ్ఞానం పాఠ్యాంశంలో భాగంగా కమ్యూనికేషన్ అంశంపై అవగాహన కల్పించేందుకు నాలుగు, ఐదు తరగతుల విద్యార్థులను ఉపాధ్యాయుడు అల్లు శ్రీను పోస్ట్ ఆఫీసుకు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ మంగ వెంకట సత్యవతి పోస్ట్ ఆఫీసులో జరిగే వివిధ కార్యక్రమాల గురించి విద్యార్థులకు వివరించారు. పోస్టు కార్డు, ఇన్‌ల్యాండ్ లెటర్, ఎన్వలప్ కవరు, సేవింగ్స్ అకౌంట్, పిన్ కోడ్ సంఖ్య ప్రాధాన్యతను అల్లు శ్రీను విద్యార్థులకు వివరించారు.
విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు వెంకట సత్యవతి సహనంతో, స్పష్టంగా సమాధానాలు ఇచ్చారు. క్షేత్ర పర్యటనలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.
ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయుడు అల్లు శ్రీనును పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేగాని రామకృష్ణ అభినందించారు.

# స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ వెంకట్రావుకు బెస్ట్ సర్వీస్ అవార్డు..



**కోరుకొండ, పెన్ పవర్,జనవరి 27:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ డి. వెంకట్రావుకు బెస్ట్ సర్వీస్ అవార్డు అందుకున్నారు. ఎస్పీ నర్సింహ కిషోర్ కలెక్టర్ మేఘ స్వరూప్ చేతులమీదుగా అవార్డు ప్రశంస పత్రం తీసుకోవడం జరిగింది. పలువురు సిబ్బంది, ప్రజా ప్రతినిధులు వెంకట్రావుని అభినందించారు.

## తేనెటీగల పెంపకాన్ని ప్రత్యామ్నాయ ఆదాయ వనరులు గా మలుచుకోవాలి.

✹ బ్యాచ్ తేనెటీగల పెంపకం పై నైపుణ్య శిక్షణ ముగింపు కార్యక్రమం





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. జనవరి 27.**కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె), వెంకటరామన్నగూడెంలో నిర్వహించిన 7 రోజుల మొదటి బ్యాచ్ తేనెటీగల పెంపకం పై నైపుణ్య శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశం విజయవంతంగా జరిగింది.
కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డ్రా . పి.విజయలక్ష్మి 7 రోజులపాటు చోటుచేసుకున్న శిక్షణ కార్యకలాపాలను సమగ్రంగా వివరించారు.
కార్య క్రమానికి ముఖ్య అతిథి గా విశ్వవిద్యాలయ ఉపకులపతి డా. కే. ధనుంజయ రావు విచ్చేశారు. రైతులు ఈ అవకాశాన్ని పూర్తిగా ఉపయోగించుకోవాలని కోరారు. మన రైతుల్లో అపారమైన సామర్థ్యం (పొటెన్షియల్) ఉందని తెలిపారు. రైతులు కేవలం పంట పొలాలకు మాత్రమే పరిమితం కాకుండా, తేనెటీగల పెంపకాన్ని ప్రత్యామ్నాయ ఆదాయ వనరుగా (ఆల్టర్నేట్‌గా) చేపట్టాలని సూచించారు. తేనె, మైనం వంటి తేనెటీగల ఉప ఉత్పత్తులకు (బైప్రొడక్ట్స్) మార్కెట్‌లో విస్తృతమైన డిమాండ్ ఉందని పేర్కొన్నారు. అందువల్ల రైతులు సంప్రదాయ రైతులుగా మాత్రమే కాకుండా, ఎంట్రప్రెన్యూర్స్‌గా మారాలని ఆయన పిలుపునిచ్చారు. రిజిస్ట్రార్
డా. ఎం. మాధవి, మాట్లాడుతూ రైతులు వ్యవసాయాన్ని సంప్రదాయ పద్ధతుల్లో మాత్రమే కాకుండా వాణిజ్య దృష్టితో కమేరేషల్ కూడా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అయితే ఆధునిక వ్యవసాయంలో కొన్ని దుష్పరిణామాలు కూడా చోటు చేసుకుంటున్నాయని, వాటి ప్రభావాన్ని తగ్గించేందుకు సమతుల్యత (బాలన్స్) అవసరం అని సూచించారు. ఇటువంటి పరిస్థితుల్లో ఇంటికి ఒక ఎంటర్ ప్రేనెర్ ఉండాలని గౌరవ ముఖ్య మంత్రి పేర్కొన్న నేపథ్యం లో పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ ఆదాయం పెంచే తేనెటీగల పెంపకం అత్యంత అవసరం అని ఆమె పేర్కొన్నారు.
డా. బి. శ్రీనివాసులు, విస్తరణ సంచాలకులు మాట్లాడుతూ, శిక్షణల ద్వారా రైతులు నేర్చుకున్న శాస్త్రీయ అంశాలను తమ వ్యవసాయ కార్యకలాపాల్లో వినియోగించుకోవడంతో పాటు, వాటిని ఇతర రైతులకు కూడా పంచి అందించాలి అని సూచించారు. కార్యక్రమం లో శాస్త్రవేత్తలు, డ్రా. బి పెదబాబు, డా. వర ప్రసాద్ రెడ్డి, డ్రా.ఇ. రేఖ, డ్రా. కే . అర్చన మరియు ఇతర రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు. తేనెటీగల పెంపక శిక్షణ సందర్భంగా రైతులు తమ అనుభవాలు, సమస్యలు మరియు అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా సర్టిఫికెట్స్ ను అందజేసి పాల్గొన్నవారిని అభినందించారు.

## వెళ్లిన వారు తిరిగొచ్చేనా..ప్రజలకు సేవలందేనా ?

**-గుండుగొలను గ్రామ,వార్డు సచివాలయాల్లో సిబ్బంది కొరత !**



**ఏలూరు జనవరి 27 పెన్‌పవర్ :** ఉంగుటూరు నియోజక వర్గం గుండుగొలను గ్రామ పంచాయితీలో మూడు సచివాలయాల్లో 7గురు సిబ్బంది డిప్యూటేషన్ పై వివిధ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్నారు.దీంతో సబ్బంది కొరత వల్ల పరిపాలనకు ఇబ్బందులు ఏర్పతున్నాయి.పన్నుల వసూళ్ళ,సర్వేలు,ఆన్ లైన్ సేవలు అందక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.స్వామిత్ర ముందుకు సాగడంలేదు.సేవలందక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు.వేరే సిబ్బందిని నియమించడానికి గ్రామ సచివాలయంలో ఈ ఏడుగురి సిబ్బంది పోస్టులు వేకెన్సీ కనిపించడం లేదు.పక్క పంచాయితీ,సచివాలయం సిబ్బందిని ఇన్చార్జిగా నియమిస్తే వారికి ఇక్కడ హాజరు నమోదు చేసే అవకాశం లేదు.గ్రామ పంచాయితీ నుండి డిప్యూటేషన్ పై వెళ్లిన వారిని తీరిగి తీసుకురావడానికి గ్రామ పంచాయితీ తీర్మానం చేసినప్పటికీ ఆ ప్రయత్నం ఫలించలేదు.డిప్యూటేషన్ పైవెళ్లిన వారిలో డిజిటల్ అసిస్టెంట్,ముగ్గురు సర్వేయర్‌లు,తదితరులు ఉన్నారు.సచివాలయంలో కీలక విధులు నిర్వహించే డిజిటల్ అసిస్టెంట్ ఒక ప్రజాప్రతినిధి వద్ద పి.ఏ.గా,మరో ఇద్దరు సిబ్బంది మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు.సర్వేయర్‌లు లేకపోవడంతో గ్రామ,వార్డు,సచివాలయాల్లో లేఅవుట్లలో సర్వే సమస్యలు, రీసర్వే భూ సంభందిత సమస్యల పరిష్కారారనికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి.మండల పరిషత్,అధికారులు చర్యలు తీసుకుని గుంగుగొలను గ్రామ వార్డు సచివాలయాల నుండి డిప్యూటేషన్ వెళ్లిన వారిని వెనుకకు పంపి గుండుగొలను పంచాయితీలో పరిపాలనా ఇబ్బందులు లేకుండా చూడాలని గుండుగొలను గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ప్రతి విద్యార్థి పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలి.





ఏపీ నిట్ డీన్ డాక్టర్ రవికిరణ్ శాస్త్రి

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. జనవరి 27.**ప్రతి విద్యార్థి పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని ఏపీ నిట్ డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జి.రవి కిరణ్ శాస్త్రి సూచించారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్)లోని గ్రంధాలయ చైర్మన్, ఆచార్యులు డాక్టర్ కార్తికేయ శర్మ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న పుస్తక ప్రదర్శన మంగళవారం ముగిసింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీలో ఏర్పాటుచేసిన ఈ పుస్తక ప్రదర్శనలో ఓనమాలు నేర్చుకునే పుస్తకాల దగ్గరి నుంచి జీవిత పాఠాలు వల్లించే రచనలు, గ్రంధాలు, మహాభారతం, రామాయణం, భాగవతం, కథలకు సంబంధించిన వేలాది పుస్తకాలు పుస్తక ప్రియుల్ని ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా డాక్టర్ రవి కిరణ్ శాస్త్రి మాట్లాడుతూ నైతిక, సామాజిక విలువలను పెంపొందించుకునేందుకు పుస్తకపఠనం ఎంతగానో దోహదపడుతుందని, విద్యార్థులు పుస్తకాలు చదివేందుకు నిత్యం కొంత సమయాన్ని కేటాయించాలని వివరించారు. ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలు చదివితే ఆలోచనా విధానం మెరుగుపడుతుందని చెప్పారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలంటే విజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, భవిష్యత్తును మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడానికి పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయని వివరించారు. ఆచార్యులు, విద్యార్థులు పుస్తకాలను పరిశీలించేందుకు భారీగా తరలిరావటం విశేషం. ఈ కార్యక్రమంలో డీన్లు డాక్టర్ కార్తీక్ శేషాద్రి, డాక్టర్ హిమబిందు, ఆచార్యులు డాక్టర్ పి.శంకర్, డాక్టర్ రాముడు, డాక్టర్ తపస్, డాక్టర్ సుదర్శన దీప, డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ రాజేశ్వర రెడ్డి, అసిస్టెంట్ లైబ్రేరియన్ కమల మహంతి, సూపరింటెండెంట్
గోపాలకృష్ణ, విజయవాడ సాహితీ హౌస్ నిర్వాహకుడు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్ యువ గళం పాదయాత్రకు మూడేళ్లు.

శాప్ డైరెక్టర్ జగదీశ్వరి.



**గోపాలపురం/పోలవరం, పెన్ పవర్, జనవరి 27.**రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఎన్నికల ముందు చేసిన యువ గళం పాదయాత్ర చేసి నేటికీ మూడేళ్లు పూర్తయిందని రాష్ట్ర క్రీడా ప్రాధికారిత సంస్థ నిర్వాహకురాలు కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. లోకేష్ పాదయాత్ర చేపట్టి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఆమె స్థానిక క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.అప్పటి ప్రభుత్వ అరాచక పాలనను అంతమొందించాలని ప్రజలకు మంచి పాలన అందించాలని సదుద్దేశంతో లోకేష్ అప్పట్లో యువ గళం పేరిట పాదయాత్ర నిర్వహించారన్నారు. పాదయాత్ర ఆది నుండి అంతం వరకు తాను తన భర్త రాష్ట్ర టిడిపి ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు విజయ నాయక్ ను లోకేష్ తోనే గడిపామని ఆ యాత్రకు సంబంధించిన సన్నివేశాలను కొద్దిసేపు ముచ్చటించారు.226 రోజులు సుదీర్ఘంగాసాగిన ఈ పాదయాత్ర ఆంధ్ర ప్రజల తలరాతలను మార్చి వేసిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనే వారిని వాటిని చూసి చలించిన లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలతో మమేకమై వారి సమస్యలను ప్రత్యక్షంగా వీక్షించారన్నారు. ఆయన ఎన్నో ప్రయాసలకు ఓర్చి రేయం భవళ్ళు చేసిన పాదయాత్ర చరిత్రలో మిగిలిపోయింది అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నిస్వార్థంతో లోకేష్ పాదయాత్ర చేయడం అభినందనీయం అన్నారు. రైతుల కన్నీళ్ళకు భరోసా ఇస్తూ, మహిళలలో ధైర్యాన్ని నింపుతూ, యువతకు ఆదర్శంగా ఉంటూ ఆనాడు పాదయాత్ర చేశారన్నారు. ఆ యాత్ర రాష్ట్ర ప్రజల హృదయాల్లో నూతన ఉత్తేజాన్ని నింపిందన్నారు. తరువాత జరిగిన ఎన్నికల్లో కూటమి ప్రభుత్వ భారీ విజయానికి దారితీసిందని అన్నారు. యువ మంత్రి లోకేష్ సారథ్యంలో రాష్ట్రం దినదిన అభివృద్ధి చెందాలని అన్నారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలకు నాంది పలకాలన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా లోకేష్ వేస్తున్న అడుగులకు అన్ని వర్గాల నుండి ఆదరణ లభించాలని జగదీశ్వరి ఈ సందర్భంగా కోరారు.

## బిసిల అట్రాసిటీ ముసాయిదా బిల్లు వారి భవిష్యత్ కు ప్రమాదం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 27:**అనాదిగా దళితులపై జరిగిన కుట్ర నేడు బి సి లపై జరుగుతుందని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ హెచ్చరించారు .ఏ ప్రాతిప్రదికన బిసి లకు అట్రాసిటీ చట్టం రూపొంది స్తున్నారో చెప్పే ధైర్యం కూటమి సర్కార్ కు వుందని ఆయన ప్రశ్నించారు. బి సి లకు ముసాయిదా బిల్లు అంటే మరో 100 ఏళ్లు అంటరాని వారిగా ముద్ర వేయటం వంటిదన్నారు. బిసి లు కుల దూషణ చట్టం కావాలని బిసి వర్గాలు చంద్రబాబు కూటమిని అడగలే దన్నారు. కాపులను బిసి కేటగిరిలో కలపండని ఎన్నో ఉద్యమాలు చేస్తున్న కాపుల గోడు చంద్రబాబు కూటమికి పట్టటం లేదన్నారు. బి సి లపై చిత్తశుద్ధి వుంటే రాజకీయ , ఆర్థిక రిజర్వేషన్ కల్పించాన్నారు. మనుదర్మం ఆధారంగా అసత్యాలను నేటి దళితులపై – బిసి లపై అనాదిగా రుద్దుతూనే వున్నారన్నారు.
అంబేద్కర్ చేయని కుల ఉద్యమాన్ని ఆ మహానేత ను అడ్డు పెట్టి మెజార్టీ సంపన్న వర్గాలు దళితులు – బిసిల శ్రమను దోచుకుంటున్నారని విమర్శించారు. కార్పొరేట్ మీడియా, కార్పొరేట్ రాజకీయ పార్టీలు , కార్పొరేట్ వ్యాపార దిగ్గజాల సుడిగుండంలో నలిగిపోతున్న దళిత, బిసి, మైనారిటీలు మేల్కొవా లన్నారు .కుల ఉద్యమాలు ఉన్నంత వరకు చంద్రబాబు – వై ఎస్ ఆర్ కుటుంబాలకు తిరుగులేదన్నారు.
దళిత – బిసి లది గొప్ప చరిత్ర అయినప్పటికీ కొన్ని తరాలుగా వివక్షతకు గురవుతున్నారన్నారు.
దళితులు – బిసి ల చరిత్ర కోసం చెప్పటానికి పురాతన గ్రంథాల్లో ఉన్న చరిత్ర ను నేడు కనపడనీయరన్నారు. ప్రస్తుతం బిసిల అట్రాసిటీ చట్టం , ముసాయిదా బిల్లు బిసిల భవిష్యత్ ను దోచుకోవటం వంటిదన్నారు. నమ్మకమైన నాయకత్వమే దళిత, బిసి, మైనార్టీ ల భవిష్యత్ కు బంగారు బాటగా నిలుస్తుందన్నారు.
సంపద , పాలన , గత వైభవ చరిత్ర దళిత, బిసి లదని గుర్తించాలన్నారు.
పాలకుల కుట్రలో బిసి లు బలిపశువులుగా మారుతు న్నారన్నారు. ఇప్పటివరకు బీసీ లు వెంకబడిన వారిగా వున్నారని, అట్రాసిటీ ముసాయిదా బిల్లు కారణంగా ఇక నుండి అంటరాని వారిగా వివక్షత కు గురవుతూనే వుంటారన్నారు.అట్రాసిటీ ముసాయిదా బిల్లును కూటమి సర్కార్ బి సి లకు గేలం వేయటమే లక్ష్యంగా రాజ్యాంగ చట్ట బద్ధత లేని ముసాయిదా బిల్లుతో బిసి ల భవిష్యత్ పై కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. బిసి ల భవిష్యత్ పై జరుగుతున్న ఈ కుట్రకు సంబందించి చర్చలకు సిద్దమని మేడా శ్రీనివాస్ బహిరంగ సవాల్ చేసారు.

## నిర్లక్ష్యం లో విద్యుత్ శాఖ సిబ్బంది



కూలిపోయేలా ట్రాన్స్ పార్మర్ దిమ్మ

**అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 27:**విద్యుత్ ప్రమాదాలు జరిగిన తర్వాత హుటాహుటిన పనులను చేపడుతున్నారు తప్ప ప్రమాదాలు పొంచిఉన్న వాటిపై ఏమాత్రం చర్యలయ చేపట్టడంలేదని వినియోగదారులు మండిపాఎడుతున్నారు. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్, విద్యుత్ స్థంబాలు ఒరిగి విరిగిపోయే స్థితిలో ఉన్న వాటిపై పర్యవేక్షణలో సంబందిత. అధికారుల నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రభుత్వ పశు వైద్యశాల ఎదురుగా ఏర్పాటుచేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మ్ సిమెంట్ దిమ్మ భూమిలో క్రుంగి ప్రక్కకు ఒరిగిపోయింది. సిమెంట్ దిమ్మ పై ఉన్న ట్రాన్స్ఫుర్మ్ కూడా ఒరిగి పోవడంతో, ట్రాన్స్ఫార్మ్ ను ఒకవైపు పైకి లేపి కింద రాళ్లను పెట్టి సమాంతరంగా చేశారు. అయితే ఒరిగిపోయిన సిమెంట్ దిమ్మకు ఇనుప కడ్డీతో బోటు పెట్టారు. మురుగు కాలువ ప్రక్కనే సిమెంట్ దిమ్మను కట్టడంతో నేల మెత్తబడి దిమ్మ ఒరిగిపోయింది. ఎప్పుడైనా ప్రమాదం జరగవచ్చని, విద్యుత్ శాఖాధికారులు సరియైన చర్యలు తీసుకుని ట్రాన్స్ఫార్మ్ ఏర్పాటు చేసేందుకు నూతనంగా సిమెంట్ దిమ్మను నిర్మించాలని స్థానికుల కోరుతున్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## స్వాతంత్ర సమరయోధుల చేతిలో మద్యం బాటిల్ పై వైసీపీ నిరసన

**కంబాల చెరువు, దండి మార్చ్ విగ్రహాల వద్ద మాజీ ఎంపీ భరత్ బైఠాయింపు**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 27**
స్వాతంత్ర సమరయోధుల చేతిలో మద్యం బాటిల్ పెట్టడంపై నగర వైసీపీ నేతలు నిరసన మంగళవారం నిరసన వ్యక్తం చేశారు.స్తానిక కంబాల చెరువు, దండి మార్చ్ స్వాతంత్ర సమరయోధుల విగ్రహాల వద్ద వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ బైఠాయించారు.
గణతంత్ర దినోత్సవం నాడు మహనీయుడు డాక్టర్ అంబేద్కర్ ని విస్మరించిన ప్రభుత్వం, మంగళవారం కంబాల చెరువు, దండి మార్చ్ స్వాతంత్ర సమరయోధుల చేతిలో మద్యం బాటిల్ పెట్టిన ఘటన, ఇదీ కూటమి ప్రభుత్వం, యంత్రాంగం నిర్వాకమన్నారు. తూర్పు గోదావరి జిల్లా హెడ్ క్వార్టర్స్ నగరంలో మద్యం ఏరులై పారుతుందన్నారు మహనీయుల చేతిలో మద్యం సీసాను పెట్టీ దేశ కీర్తిని అగౌరవ పరుస్తుంటే యంత్రాంగంచోద్యం చూస్తున్నదన్నారు. కనీసం ఆ మహనీయుల చేతిలో ఉన్న మద్యం సీసాను తొలగించ లేదన్నారు.
జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, ఆరుగురు ప్రజాప్రతినిధులు ఇక్కడ ఉన్నా ఈ తరహా అసాంఘిక కార్యక్రమాలు చేస్తున్నా పట్టించుకోకవడం సిగ్గు చేటన్నారు.సి సి ఫుటేజ్ ద్వారా నిందితున్ని పట్టుకోవాలని వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని, లేని పక్షంలో నిరసన ఉధృతం చేస్తామని భరత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రేణులు పాల్గొన్నారు

## శతవర్ష జగన్నాథంకు అలనాటి శిష్యుని అభివందనం



**పెన్ పవర్, ఉంగుటూరు, జనవరి 27 :**కైకరం వాసి, ప్రసిద్ధ ఆధ్యాత్మిక ప్రవచనకర్త, సాహితీవేత్త జటావల్లభుల జగన్నాథం మాస్టారిని ఆయన వద్ద మూడున్నర దశాబ్దాల క్రితం విద్యనభ్యసించిన అలనాటి శిష్యుడు, ప్రస్తుతం అమెరికాలో స్థిరపడ్డ కైకరం వాసి సనపల రామకృష్ణ మంగళవారం కలసి అభివందనం చేశారు.
స్వగ్రామం కైకరం వచ్చిన రామకృష్ణ గత రెండు రోజులుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా తన గురువైన జగన్నాథం మాస్టారితో పలు విద్యా, ఆధ్యాత్మిక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. గురుశిష్యుల మధ్య సాగిన ఈ ఆత్మీయ భేటీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.
ఈ సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన సంస్కృత పండితురాలు శ్రీపూర్ణ కామాక్షీ నూకల గురుశిష్య అనుబంధ ప్రాధాన్యతను వివరిస్తూ సోదాహరణంగా సంస్కృత ఉపన్యాసం చేశారు. ఆమె ప్రసంగం సభికులను విశేషంగా ఆకట్టుకుంది.
ఈ కార్యక్రమంలో కూన అప్పారావు, సత్సంగ వ్యవస్థాపకుడు కొచ్చర్లకోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్నాథం మాస్టారిని రామకృష్ణ, ఆయన సోదరుడు నీలాంబర రావు నూతన వస్త్రాలతో సత్కరించారు. అనంతరం సంస్కృత పండితురాలు పూర్ణిమ కామాక్షిని కూడా ఘనంగా సత్కరించారు.

# ఉత్తమ సేవా పురస్కారాల గ్రహీతలకు అభినందనలు







**గంగవరం ,పెన్ పవర్ ,జనరేటర్ 27:**77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పోలవరం జిల్లాలో గంగవరం మండలం నుండి ఉత్తమ సేవ పురస్కారాలు పొందిన అధికారులకు పలువురు అభినందనలు తెలిపారు. పోలవరం జిల్లా కేంద్రమైన రంపచోడవరం లో సోమవారం జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా జాయింట్ కలెక్టర్ ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ స్మరణ రాజ్ ద్వారా వెలుగు ఎపిఎం అప్పలకొండ, వీఆర్ఏ రమేష్ లు జిల్లాస్థాయి ఉత్తమ సేవా పురస్కారాలను అందుకున్నారు. అలాగే డివిజన్ స్థాయిలో పోలీస్ శాఖ ద్వారా ఉత్తమ సేవలు అందించిన గంగవరం పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రాంబాబు కు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ సాయి ప్రశాంత్ సేవా పురస్కారాన్ని అందజేశారు. మండలం నుండి ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్న ఉద్యోగులను ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జడ్పిటిసి బేబీ రత్నం, వైస్ ఎంపీపీలు గంగాదేవి, రామ తులసి ,మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ ,డిసిసిబి మాజీ డైరెక్టర్ యెజ్జు వెంకటేశ్వరరావు, పిఏసిఎస్ అధ్యక్షులు పాము అర్జున ,కూటమి నాయకులు వెంకట్ రెడ్డి ,సిద్దు నీలాలమ్మ ,వెంకటేశ్వర్లు దొర తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో లక్ష్మణరావు, ఎస్సై వెంకటేష్, ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి నిడమర్తి చిన్నబాబు తదితరులు అభినందనలు తెలిపారు.

# బ్యాంకర్ల ఒకరోజు సమ్మెతో గంగవరం ఎస్‌బీఐ శాఖ మూత

లావాదేవీలు నిలిచిపోవడంతో వినియోగదారులకు తీవ్ర ఇబ్బందులు



**గంగవరం, పెన్ పవర్ జనవరి 27:**బ్యాంకర్ల దేశవ్యాప్త ఒకరోజు సమ్మెలో భాగంగా సోమవారం గంగవరంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) శాఖ పూర్తిగా మూతపడింది. బ్యాంకు సేవలు నిలిచిపోవడంతో ఖాతాదారులు, పెన్షనర్లు, రైతులు, చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఉదయం నుంచే బ్యాంకుకు వచ్చిన వినియోగదారులు శాఖ మూసివేయబడినట్లు గమనించి నిరాశకు గురయ్యారు. నగదు ఉపసంహరణలు, డిపాజిట్లు, చెక్ క్లియరెన్స్, రుణాల సంబంధిత పనులు పూర్తిగా నిలిచిపోయాయి. వివిధ పనుల నిమిత్తం దూర ప్రాంతాల నుంచి వచ్చిన ఖాతాదారులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది.బ్యాంకింగ్ రంగానికి సంబంధించిన పలు డిమాండ్ల పరిష్కారాన్ని కోరుతూ బ్యాంకు ఉద్యోగ సంఘాల పిలుపు మేరకు ఈ సమ్మె నిర్వహించినట్లు ఉద్యోగులు తెలిపారు.ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, ఉద్యోగ భద్రత, సేవల ప్రైవేటీకరణ అంశాలపై నిరసనగా సమ్మె చేపట్టినట్లు వారు పేర్కొన్నారు.

# శ్రీ అరవింద శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

పబ్లిక్ హెల్త్ అండ్ హెల్త్ డేటా ఎనాలిటిక్స్ సర్టిఫికెట్ కోర్సు ప్రారంభం




**పెన్ పవర్, ఉంగుటూరు, జనవరి 27:**నారాయణపురంలోని శ్రీ అరవింద శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పబ్లిక్ హెల్త్ అండ్ హెల్త్ డేటా ఎనాలిటిక్స్ అంశంపై పది రోజుల సర్టిఫికెట్ కోర్సును మంగళవారం ప్రారంభించారు. పీఎం ఉష స్కీమ్‌లో భాగంగా స్టూడెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ కింద బ్లాక్ బక్స్ కంపెనీ సహకారంతో ఈ కోర్సును విద్యార్థులకు అందిస్తున్నారు. ఈ సర్టిఫికెట్ కోర్సు 27-01-2026 తేదీన ప్రారంభమైంది.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. వసుధ మాట్లాడుతూ, డిగ్రీ చదువుతో పాటు విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించే ఉద్దేశంతో వివిధ సర్టిఫికెట్ కోర్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. డిగ్రీ పూర్తి కాకముందే విద్యార్థులు ఉద్యోగావకాశాలు పొందేలా తీర్చిదిద్దడమే కళాశాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

ముఖ్యఅతిథిగా పాల్గొన్న నారాయణపురం సర్పంచ్ శ్రీమతి అలకనంద శ్రీనివాస్ మాట్లాడుతూ, సామాజిక ఆరోగ్య పరిరక్షణలో విద్యార్థులు భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా మహిళల ఆరోగ్య సంరక్షణలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలన్నారు. మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం, సమాజం కూడా ఆరోగ్యంగా ఉంటాయని తెలిపారు. ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండి సమాజాన్ని చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని పేర్కొన్నారు.

గౌరవ అతిథిగా హాజరైన సిపిడిసి సభ్యులు శ్రీ సాగిరాజు రామరాజు మాట్లాడుతూ, ఇటువంటి నైపుణ్యాధారిత కోర్సులు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# మెగా క్రికెట్ టోర్నమెంట్ ట్రోఫీ విజేత ఎల్లవరం జట్టు



**వైరామవరం, పెన్ పవర్, జనవరి 27:** సంక్రాంతి సంబరాలలో భాగంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో ఎల్లవరం జట్టు ట్రోఫి విజేతగా నిలిచిందని టోర్నీ నిర్వాహకుడు గొర్లె నరేష్ తెలిపారు.

వై రామవరం మండల కేంద్రంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో 11 మండలాల పరిధిలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ టోర్నీలో 30 జట్లు పాల్గొన్నాయని, ఫైనల్ గా రాయపల్లి, ఎల్లవరం జట్లు తలపడగా ఎల్లవరం జట్టు విజేతగా నిలిచిందని తెలిపారు. మొదటి విజేతకు ట్రోఫి, 15 వేల రూపాయలు నగదు బహుమతిని మండల టిడిపి అధ్యక్షుడు పి కాంతారెడ్డి అందించారని తెలిపారు. రెండవ విజేత రాయపల్లి జట్టుకు రావడం ట్రోఫీ 10 వేల రూపాయల నగదు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# పనస చెట్టు ఎక్కిన వ్యక్తి మృతి..




**కోరుకొండ, పెన్ పవర్, జనవరి 27:** దోసకాయ పల్లి గ్రామానికి చెందిన మేక త్రిమూర్తులు వయసు:42 సం.లు పొలం వద్ద తోటలో పనసకాయలు కోయడానికి పనస చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు చెట్టు నుంచి పడిపోయి చనిపోయినట్లు మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు పై కోరుకొండ ఎస్ఐ శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యార్థులకు నేటికీ పూర్తిస్థాయిలో అందని ఇనుప స్కేలులు

జాప్యానికి కారణం ఎవరు?




**వై రామవరం, పెన్ పవర్, జనవరి 27:** వసతి గృహాలలో ఉన్న విద్యార్థులకు నేటికీ పూర్తిస్థాయిలో ఇనుప స్కేలు అందలేదని ఈ జాప్యానికి కారణం ఎవరని ఆదివాసీ నాయకులు ప్రశ్నిస్తున్నారు.

అధికారుల ద్వారా ఇనుప స్కేలులు పంపిణీ చేయవలసి ఉండగా నేటికీ జరగలేదని తెలిపారు. సకాలములో జరగని ఇనుప స్కేలుల పంపిణీ జాప్యానికి కారణం ఎవరని ఆదివాసీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. వివిధ పత్రికలలో వార్త కథనాలు రావడంతో దిద్దుబాటు చర్యలలో భాగంగా సంబంధించిన అధికారి స్పందించి జనవరి నెలలో స్కేలుల పంపిణీ కి శ్రీకారం చుట్టారని తెలిపారు. 2025 జూన్ 12వ తేదీనే పాఠశాలలు పునః ప్రారంభం కాగా జనవరి నెల2026 లో పంపిణీ చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. జాప్యానికి కారణమైన సంబంధిత అధికారులపై విచారణ చేసి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ నాయకులు కోరుతున్నారు. ఇటువంటి సంఘటనలు పునారావృతం కాకుండా చర్యలు తీసుకోవలసిన ఆవశ్యకత సంబంధిత అధికారులపై ఉందని గిరిజన నాయకులు అంటున్నారు.

# రంపచోడవరం లో ఘనంగా ఎలక్ట్రీషియన్ డే ర్యాలీ




**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్, జనవరి 27:**
పోలవలం జిల్లాకేంద్రం రంపచోడవరం లో శ్రీవిజయసాయిదుర్గా ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ మరియు ప్లంబర్ అసోసియేషన్ రంపచోడవరం మెయిన్ రోడ్డు లో యలక్ట్రిషియన్ డే పురస్కరించుకొని అసోసియేషన్ ప్రెసిడెంట్ వై . పోసిబాబు, వైస్ ప్రెసిడెంట్ యన్. ప్రసాద్,
సెక్రటరీ సురేష్, ఆధ్వర్యంలో
ర్యాలీ నిర్వహించారు.వారు తామంతా ఐకమత్యం గా ఉంటామని నిబద్దతతో పనిచేస్తామని గృహవినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కాలానుగుణంగా మార్పు చెందుతున్న పరికరాలు ఉపయోగించి వినియోగదారులకు నాణ్యమైనవర్క్ అందిస్తామన్నారు ఈ ర్యాలీ లో అసోసియేషన్ ప్రెసిడెంట్ వై.పోసిబాబు, వైస్ ప్రెసిడెంట్:
ఎన్. ప్రసాద్ ,సెక్రటరీ సురేష్,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.


# వారానికి రెండు రోజుల సెలవు అమలు చేయాలి




**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 27 :** వారానికి రెండు రోజుల సెలవులు అమలు చేయాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ తుని రీజినల్ సెక్రటరీ ఎల్. విజయబాబు, ఆఫీసర్స్ అసోసియేషన్ రీజినల్ సెక్రటరీ ఎన్.రాజేష్ డిమాండ్ చేశారు. జగ్గంపేటలో మంగళవారం కొత్త కొండబాబు కాంప్లెక్స్ వద్ద బ్యాంక్ ఉద్యోగులు నిరసన చేశారు. యునైటెడ్ ఫారం ఆఫ్ బ్యాంక్ యూనియన్ పిలుపుమేరకు బ్యాంక్లు బంద్ చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న పని ఒత్తిడికి అనుగుణంగా వారానికి రెండు రోజులు సెలవులు ప్రకటించాలన్నారు. అన్ని కేంద్ర ప్రభుత్వ రంగాల్లోని ఉద్యోగులకు 5 రోజుల పనిదినాన్ని కల్పించడం జరిగిందని అవి బ్యాంకింగ్ రంగంలో మాత్రం అమలు కావడం లేదన్నారు. గతంలో మేము చేసిన ఆందోళనలో వారానికి రెండు రోజుల సెలవు హామీ ఇచ్చారని, ఆ హామీని నెరవేర్చాలని అడుగుతున్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, ఐఓబి తదితర బ్యాంక్ ఉద్యోగుల సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం.

-మండల బిజెపి అధ్యక్షుడు శరకణం రాజబాబు.



**కిర్లంపూడి,పెన్ పవర్,జనవరి 27:** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద నిరుపేద కుటుంబాలకు చెందిన స్త్రీలకు ఉచిత గ్యాస్ కనెక్షన్ తో పాటు, గ్యాస్,స్టవ్, రెగ్యులేటర్ ఫ్రీగా అందివ్వడం జరుగుతుందని మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు శరకణం రాజబాబు తెలిపారు. కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం సోమరాయణంపేట గ్రామంలో
ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాన్ని కిర్లంపూడి మండలం సోమరాయణంపేట గ్రామంలో కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు ఆదేశాలతో అర్హులైన కుటుంబాలను గుర్తించి ఆన్లైన్ చేయడం జరుగుతుందన్నారు. మంజూరైన వెంటనే లబ్ధిదారులకు పథకాన్ని అందజేయడం జరుగుతుందని రాజబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపిటిసి ల సమాఖ్య అధ్యక్షులు, బిజెపి సీనియర్ నాయకులు అల్లు శివరామకృష్ణ ,బుద్ధ పెద్దకాపు, మారిశెట్టి త్రిమూర్తులు, బొడ్డేటి చిన్నబ్బాయి, ఆడారి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# రిపబ్లిక్ డే పేరెడ్‌లో ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థికి అభినందనలు



**కాకినాడ, పెన్ పవర్,జనవరి 27 :**స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల యూత్ రెడ్ క్రాస్ వింగ్ వాలంటీర్, బి.ఎస్సీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రథమ సంవత్సరం విద్యార్థి కె. ధనుంజయ, అమరావతిలో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల రిపబ్లిక్ డే పేరెడ్‌లో పాల్గొనడం గర్వకారణమని కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు తెలిపారు.రాష్ట్ర రాజధాని అమరావతి పేరెడ్ గ్రౌండ్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఘనంగా నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా యూత్ రెడ్ క్రాస్ వింగ్ టీమ్‌లో భాగంగా ధనుంజయ కంటింజెంట్‌గా ఎంపికై, వారం రోజుల శిక్షణ అనంతరం పేరెడ్‌లో పాల్గొన్నారు. అత్యంత ప్రతిష్ఠాత్మకమైన రిపబ్లిక్ డే క్యాంప్‌లో భాగస్వామి కావడం ఎంతో ఆనందంగా ఉందని విద్యార్థి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ, ఆర్‌డీ క్యాంప్‌కు ఎంపిక కావడం అత్యంత అభినందనీయమని, యూత్ రెడ్ క్రాస్ వింగ్ కార్యక్రమాలలో ఇది ఒక ప్రతిష్ఠాత్మక ఘట్టమని పేర్కొన్నారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం, యూత్ రెడ్ క్రాస్ వింగ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక అంశాలు, క్రీడలు, మార్చింగ్ వంటి అంశాలలో శిక్షణ అందించటం వల్ల ఇలాంటి విజయాలు సాధ్యమవుతున్నాయని తెలిపారు.రెడ్ క్రాస్ వాలంటీర్లకు రిపబ్లిక్ డే పేరెడ్‌లో పాల్గొనే అవకాశం కల్పించిన ఆంధ్రప్రదేశ్ ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ శ్రీ వై.డి. రామారావు, కాకినాడ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.రిపబ్లిక్ డే పేరెడ్ క్యాంప్‌లో పాల్గొన్న ధనుంజయను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు,వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ,యూత్ రెడ్ క్రాస్ వింగ్ నోడల్ ఆఫీసర్ టి.తేజేశ్వరరావు,డి. అశ్విని తదితర అధ్యాపకులు హృదయపూర్వకంగా అభినందించారు.

# ది కిర్లంపూడి ప్రెస్ క్లబ్ పై తప్పుడు ప్రచారం నిర్వహిస్తే ఉపేక్షించేది లేదు.

**కిర్లంపూడి, పెన్ పవర్, జనవరి 27:**ది కిర్లంపూడి ప్రెస్ క్లబ్ పై తప్పుడు ప్రచారం నిర్వహించినా,అసభ్య పదజాలాలు వాడినా, అటువంటి వ్యక్తులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని
ది కిర్లంపూడి ప్రెస్ క్లబ్ తీవ్రంగా హెచ్చరించారు.
ఇటీవల కొంతకాలంగా ది కిర్లంపూడి ప్రెస్ క్లబ్ పై తప్పుడు ఆరోపణలు చేస్తూ పలువురు వద్ద మాట్లాడుతున్న వ్యక్తులపై తీవ్రంగా విరుసుకు పడ్డారు.అటువంటి వారిని ది కిర్లంపూడి ప్రెస్ క్లబ్ సభ్యులు తీవ్రంగా హెచ్చరించింది. మంగళవారం కిర్లంపూడి లో ది కిర్లంపూడి ప్రెస్ క్లబ్ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘ సభ్యులు ఐక్యతతో పాల్గొని ముక్తకంఠంతో వారు మాట్లాడుతూ కొన్ని ఛానల్ ని అడ్డుపెట్టుకుని అభద్రతాభావంతో సంఘాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలో భాగంగా ప్రెస్ క్లబ్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వారు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు ఇక మీదట ఇటువంటివి చూస్తూ ఊరుకోమని, తగిన సమయంలో అలాంటి వారికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమావేశం నిర్వహించి పలు తీర్మానాలను ఆమోదించారు. ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ పాలకవర్గ సభ్యులు పెంటకోట సాయి, ఉడతా అప్పారావు, నేదూరి లక్ష్మణరావు,తుమ్మల సుబ్బు, ముద్రగడ రమేష్, శరకణం నాగేంద్ర,బొండా కృష్ణ,మొల్లేటి సాంబాశివ, గండే నాని, బత్తిన సత్యన్నారాయణ, సోరపురెడ్డి పెద్ద, మురా చంటిబాబు, మర్రా చిట్టిబాబు, ఆడారి సురేంద్ర,టి.వి.వి. కృష్ణ, చెప్పుల రాంబాబు, యనమల జ్యోతిబాబు పడాల శివ, సూరిశెట్టి శివ, ఆడారి గంగబాబు,దాడిశెట్టి స్వామి తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

